ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శనివారం 23-05-2026 పేజీలు : 16

## పోలీసుల విస్తృత తనిఖీలు




7 పేజీలో...

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



8 పేజీలో...



## పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

### పట్టించుకోని అధికారులు... స్థానికుల ఆగ్రహం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 22 : శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ సప్తగిరి కాలనీ రోడ్ నెంబర్--2లో గత మూడు రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. రోడ్డంతా మురుగు నీటితో నిండిపోవడంతో కాలనీవాసులు దుర్వాసన, దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు.

ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సేఫ్టీ నిబంధనలు గాలికి..!

### కంపెనీ నిర్లక్ష్యంతో కార్మికుడు ఆస్పత్రిపాలు

### భారీ ఇనుప బీమ్ కూలి తీవ్ర గాయాలు..

### జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

15 పేజీలో...

## ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా, మే 22,(విజన్ ఆంధ్ర); నిర్మల్ పట్టణంలో జరుగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం పట్టణంలోని పురపాలక కార్యాలయంలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియపై కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

15 పేజీలో...

## డాక్టరేట్ పట్టా అవార్డ్ గ్రహీత సరితకు ఘనసన్మానం

దండేపల్లి మే 22,( విజన్ ఆంధ్ర)మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన గరిసందుల లింగయ్య శంకరమ్మల కూతురు గరిసందుల సరిత వనపర్తి జిల్లా లోని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా ఉద్యోగం చేస్తున్నారు. సరిత మండలం లోని లింగపూర్ వాస్తవ్యుడు గూడ అంజయ్య జీవితం, సాహిత్యం, పై పరిశోధన చేసి. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. సరిత పుట్టిన స్వగ్రామంమామిడిపెల్లి లో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఎల్తపు వైష్ణవి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో . సరిత, తోపాటు, భర్త సురేందర్.కు. కుటుంబీకులై న శంకరమ్మ . లక్ష్మణ్ లకు శాలువ పూలమాలలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాటాడుతూ,సరిత నిరుపేద కుటుంబలో జన్మించి ఉన్నత విద్య నభ్యసించి. డాక్టరేట్ పట్టా పొందడం గ్రామానికి గర్వ కారణమన్నారు. అలాగే సరిత భర్త సైతం డాక్టరేట్ పొందడం విశేష కృషిని , వారి



పట్టుదలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో, విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు అలిశెట్టి లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ నూర తిరుపతి, వార్డు సభ్యులు, గొట్ల మహేందర్ , జిల్లపెల్లి భానుచందర్, జిల్లపెల్లి శేఖర్, గ్రామస్థులు గాలిపెల్లి సత్యనారాయణ.కొదురు పాక గంగన్న. కొమిటిపెల్లి యుగంధర్, సూదుల లక్ష్మణ్. మెరుగుఅనిల్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు పైన పశులను ద్విచక్ర వాహనం తో ఢీకొని యూవకుడు మృతి

కల్లూరు,మే22(విజన్ ఆంధ్ర ) : మండల పరిది చెన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల రావికంపాడు గ్రామానికి చెందిన గంధ్ర ఉపేంద్ర (30) శుక్రవారం ఉదయం తెల్లవారు జామున జిడిబిపల్లి రోడ్డు పైన ఆవులు గుంపు పడుకోవడంతో అట్టి పశువులను గుర్తించకుండా ద్విచక్ర వాహనంతో ఢీ కొనడం తో తలకి బలమైన గాయాలు అయ్యాయి అని స్థానికులు సహకారంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యం పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నాయిని సత్య గౌడ్



జన్నారం, మే 22 (విజన్ ఆంధ్ర) : కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా న్యాయవాది నాయిని సత్య గౌడ్ నియమితులయ్యారు. జన్నారం మండలం లోని బాదంపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది నాయిని సత్య గౌడ్ ను లక్షటిపేట జూనియర్ సివి ల్ జడ్జ్ కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా నియమి స్తూ శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

## రైతు గుండెల్లో ధైర్యం రేవంత్ సర్కార్ పండించిన ప్రతి గింజనూ కొంటాం

**-రైతు పండించిన ప్రతి గింజనూ కొంటాం ప్రతిపక్షాల కుట్రలు నమ్మొద్దు**

**- కేంద్రం తెచ్చిన జిపిఎస్ వల్లే ఆలస్యం బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్**

మల్యాల, మే 22 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం రైతులెవరూ అధైర్యపడొద్దని, అన్నదాత పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం మల్యాలలో సర్వపూర్ సర్పంచ్ జంగిలి హనుమంతు, కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, నక్క అనిల్ లతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు.?70% కొనుగోళ్లు పూర్తి: సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యవేక్షణలో మల్యాల మండలంలో ఇప్పటికే 70% కొనుగోళ్లు ముగిశాయి.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన అనాలోచిత జిపిఎస్ విధానం వల్లే కొనుగోళ్ల ప్రక్రియ 15 రోజులు ఆలస్యమైంది.గతంలో 'వరి వేస్తే ఉరి' అన్న కేసీఆర్‌కు కొనుగోలు కేంద్రాల్లో తిరిగే హక్కు లేదు. బీఆర్ఎస్ నాయకులు మిల్లర్లతో కుమ్మక్కై కటింగ్ల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారు.రవాణా ఇబ్బందులు



ఉంటే రైతులు సొంత ట్రాక్టర్లు వాడుకోవచ్చు, కిరాయి ప్రభుత్వమే ఇస్తుంది. పోలీస్ ప్రొటెక్షన్‌తో అన్ లోడింగ్ చేయిస్తాం

## కె కె కమిటీ వద్దు-కోదండరాం కమిటీ కావాలి -పూస శ్రీనివాస్

భువనగిరి మే 22(విజన్ ఆంధ్ర): తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి అంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల సమయంలో ఇచ్చిన మేరకు తమకు న్యాయం జరగాలంటే ప్రొఫెసర్ కోదండరామ్ ను కమిటీ చైర్మన్గా వేసి తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని బాబు జగజీవన్ రావు విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ముఖ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆనాడు 1969 వ సంవత్సరంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో ఆనాటి కాసు బ్రహ్మానందం రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని నాశనం చేశాడని, అప్పటి ప్రజాప్రతినిధులు నాయకులు పోయి న్యాయం చేయాలని కోరగా పాలమూరు అభివృద్ధి వద్దు మీకు ఏమి కావాలను కోరుకోమని అన్నారని తెలిపారు. కాసు బ్రహ్మానందం రెడ్డి దగ్గర కాపలాదారుడుగా పనిచేసిన కేశవరావు నాయకత్వంలో తమకు అవసరం లేదని తెలంగాణ కోసం మరల ప్రొఫెసర్ కోదండరాం చేసిన త్యాగాన్ని మరువలేమని అందుకే తెలంగాణ అమరవీరుల కమిటీ చైర్మన్గా ప్రొఫెసర్ కోదండరామును నియమించి, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోడిమాల కృష్ణ, లక్ష్మణ్, గణేష్, మాణిక్యమ్మ ,రవికుమార్ పాల్గొన్నారు.

## రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడీపై రైతులకు పంపిణీ, ఎమ్మెల్యే, మట్టా

పెనుబల్లి, మే 22:( విజన్ ఆంధ్ర ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం మరియు పెనుబల్లి మండలం చెందిన రైతులకు " రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు " పంపిణీ చేసిన

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమంలో సత్తుపల్లి,ఏ యశీ సి, చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసి, చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వ్యవసాయ శాఖ అధికారులు , పెనుబల్లి, వేంసూరు మండలం,ఏ వో , లు,ఏఈఓ లు, పెనుబల్లి, వేంసూరు మండలం రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామం లక్ష్యంగా గాజులపల్లిలో అవగాహన కార్యక్రమం



దౌల్తాబాద్,మే 22 (విజన్ ఆంధ్ర): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గాజులపల్లి గ్రామ సర్పంచ్ పంజా స్వామి అన్నారు. శుక్రవారం గ్రామంలో సర్పంచ్ పంజా స్వామి ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, శానిటరీ చెత్త వేర్వేరుగా నిర్వహణపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. తడి చెత్తను సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు అందించవచ్చని వివరించారు. అలాగే హానికరమైన చెత్త, శానిటరీ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా నిర్వహించాలని గ్రామస్తులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి హంసకేతన్ మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సరైన విధంగా వేరు చేసి అందిస్తే గ్రామంలో పారిశుధ్య సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని చెత్త నిర్వహణ విధానాలపై అవగాహన పొందారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరిస్తామని గ్రామ ప్రజలు తెలిపారు.

## ఐరన్ కంపెనీలో ఘోర ప్రమాదం.. కార్మికుడి కాలు కట్

**క్రేన్ బెల్ట్ తెగి శ్రీకాకుళం కార్మికుడికి తీవ్ర గాయాలు**

**జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంరెడ్డి నగర్‌లో ఘటన**

**ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స**



జీడిమెట్ల, మే 22: (విజన్ ఆంధ్ర); పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం మరో కార్మికుడి జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టింది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంరెడ్డి నగర్‌లో ఉన్న ఓ ఐరన్ కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. క్రేన్ బెల్ట్ తెగిపడి భారీ ఇనుప లోడ్ కాలిపై పడటంతో అతని ఎడమ కాలు మోకాలి కింది భాగంలో తెగిపోయింది. ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు, తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన రామకృష్ణ (40) ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చి రాంరెడ్డి నగర్‌లోని ఐరన్ కంపెనీలో పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా శుక్రవారం భారీ ఇనుప పరికరాలను క్రేన్ సహాయంతో అన్‌లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సుమారు నాలుగు మీటర్ల ఎత్తుకు ఎత్తిన ఇనుప లోడ్‌ను మోస్తున్న బెల్ట్ ఒక్కసారిగా తెగిపోయింది. దీంతో భారీ ఇనుప సామాగ్రి నేరుగా రామకృష్ణ కాలిపై పడింది. భారీ బరువు పడటంతో రామకృష్ణ ఎడమ కాలు మోకాలి కింది భాగం వరకు పూర్తిగా తెగిపోయినట్లు సమాచారం. తీవ్ర రక్తస్రావంతో బాధితుడు అక్కడికక్కడే కుప్పకూలగా, తోటి కార్మికులు వెంటనే అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న అత్యవసర సిబ్బంది బాధితుడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో కంపెనీలో భద్రతా ప్రమాణాల అమలుపై కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. భారీ యంత్రాలు, ఇనుప సామాగ్రి తరలింపులో ఉపయోగించే క్రేన్లు, బెల్టుల నాణ్యతను యాజమాన్యం పట్టించుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. కనీస భద్రతా పరికరాలు లేకుండానే పనులు చేయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాజమాన్యం నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# వేతన పెంపు హర్షణీయం : కాంగ్రెస్



పాపన్నపేట, విజన్ ఆంధ్ర,మే 22 న్యూస్ :రాష్ట్రం లోని 1.11 కోట్ల మందికి పైగా కార్మికులకు మేలు జరిగేలా వేతనాల పెంపు నిర్ణయం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రం లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు,కార్మికులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలాధ్యక్షుడు పాలాభిషేకం చేశారు. మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడలలో పాల్గొని ప్రతిభను చాటుకోవాలి

## -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి మే22(విజన్ ఆంధ్ర): యువత క్రీడలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. భువనగిరి పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ సి కాలేజీ గ్రౌండ్‌లో హోటల్ చాలుక్య గ్రాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్టీ , మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి -రవికుమార్ , పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బెండ శ్రీకాంత్ ,స్థానిక నాయకులు మరియు పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సైకత లింగం పూజలు..!

మహదేవపూర్ మే 22 (విజన్ ఆంధ్ర) : కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా శుక్రవారం ఉదయం సరస్వతి ఘాట్ కు భక్తులు భారీగా తరలివచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పవిత్రమైన త్రివేణి సంగమంలో భక్తులు సైకత లింగాలను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. పుష్కర ఘాట్ల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తుల సందడితో కళకళలాడుతోంది.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## - ఏడీఏ ఎస్.విజయ చంద్ర,సీఐ మధు

మధిర,మే22(విజన్ఆంధ్ర)మధిర మండలంలోని విత్తన దుకాణాలు మరియు ట్రాన్స్పోర్ట్ ఆఫీసులో సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అయినా మధిర ఏ డి ఏ ఎస్. విజయ చంద్ర మరియు రూరల్ సీఐ మధు తనిఖీలు నిర్వహించారు.ప్రస్తుతం వానాకాలం సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మరియు స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు పిసిలు కలిగి ఉండాలని మరియు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అందరూ విత్తన చట్టం 1966 లోబడి విత్తనాల అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు. ఌ కాటన్ న నిషేధించబడినదని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి మరియు పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు. తదనంతరం ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీస్ అయినా నవత మరియు క్రాంతి ఆఫీసుల్లో కూడా తనిఖీలు నిర్వహించి వారికి కూడా లూస్ గా వచ్చే విత్తనాల మీద ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న



పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ తనిఖీలలో మండల వ్యవ సాయ అధికారి సాయి దీక్షిత్ పాల్గొన్నారు.

# 10 లక్షల రూపాయలసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మధిర,మే22(విజన్ ఆంధ్ర)మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఉ విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 10 లక్షల విలువ కలిగిన చెక్కులను మధిర పట్టణ, మండల లబ్దిదారులకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ , మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు కోట్లాది రూపాయల చెక్కులను మంజూరు చేయించడం ద్వారా అనేక మంది ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు కౌన్సిలర్



బాణావత్ వెంకటరమణ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు కోరంపల్లి చంటి,బాజీ,బండారు నరసింహారావు, నాగబోయిన రామారావు రబ్బాని, మైలవరపు చక్రి కరివేద రాంబాబు, దేవి శెట్టి రంగారావు, శ్రీనిధి అనిల్, కరివేద సుధాకర్, సాలిక సురేష్, తన్నీరు రామకృష్ణ, జమీల్ పాషా,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అపర్ణ హస్తం ఎస్.కె లఫ జకాత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# 10,000 రూపాయలు ఆర్థిక సాయం

బూర్గంపాడు మండల ప్రతినిధి మే 22 (విజన్ ఆంధ్ర ) : ఆపదలో ఉన్నవారికి అపర్ణ హస్తం ఎస్.కె లఫ జకాత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీలో కుల మతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటిన సేవా కార్యక్రమం సారపాకలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఇటీవల నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నర్మదా గారికి ఎస్కే లఫా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న యునైటెడ్ ముస్లిమ్స్ అసోసియేషన్ తరఫున ?10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ ప్రమాదంలో నర్మదా గారికి రెండు కాళ్లు మరియు ఛాతి పక్కటెముకలు విరిగిపోవడంతో ఆమె ప్రస్తుతం మంచానికే పరిమితమయ్యారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారడంతో పాటు ఇద్దరు చిన్నపిల్లల పోషణ కూడా భారంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు మానవత్వ దృక్పథంతో స్పందించి, కుల మతాలకు అతీతంగా బాధలో ఉన్న కుటుంబానికి చేయూతనందించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "మనుషులంతా ఒక్కటే... కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి మనిషి బాధ్యత" అని పేర్కొన్నారు. అలాగే, ఈ సహాయం సమాజంలో ఐక్యత,



సోదరభావం మరియు మానవత్వం గొప్ప సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గారు మరియు స్థానిక ప్రజలు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉపసర్పంచ్ ఎంఎంటి రమేష్, రిటైర్డ్ సీనియర్ నాయకులు అజీజ్ , ఌజ కార్మిక సీనియర్ నాయకులు నాగూరు వలి, ట్రస్ట్ అధ్యక్షులు లాల్ మహ్మద్ మరియు ట్రస్ట్ సభ్యులు మహబూబ్ అలీ, రజాక్, రఫీక్, నషీర్, అజీమ్, బషారత్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సబ్సిడీపై ఆయిల్ ఫామ్ మొక్కలు అందిస్తుంది



### జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి సహజ

జన్నారం, మే 22 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం సబ్సి డీపై ఆయిల్ ఫామ్ మొక్కలను అందిస్తుందని, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి కె.సహజ తెలి పారు. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని లోని పొనకల్ , దేవునిగూడ గ్రామాలలోని ఆయిల్ ఫామ్ తోటలను ఆమె పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వం సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలను సరఫరా చేస్తుందన్నా రు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకం ములంగా అ ధిక లాభాలు పొందవచ్చుని రైతులు దీనిని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

### - మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి

### -- కౌన్సిలర్ కళ్యాణి ఆధ్వర్యంలో 'యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ' కార్యక్రమం

చేవెళ్ల, మే 22 (విజన్ ఆంధ్ర): యువత ఇంటి పరిసరాలతో పాటు కాలనీలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు అంగడి బజార్ కాలనీలో 'యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి పర్యవేక్షణలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో చెత్తాచెదారం తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి హాజరై పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిశు భ్రతను అలవాటు చేసుకుంటే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. కాలనీలు స్వచ్ఛంగా ఉండేందుకు యువత ముందుండి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే



స్వచ్ఛమైన మున్సిపాలిటీ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు (మాజీ సర్పంచ్) బండారి శైలజఆగిరెడ్డి, నర్సింలు, మద్దెల శ్రీనివాస్, మాధవియాదిరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక యువకులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వేతనాల పెంపుపై హర్షం సీఎం, మంత్రుల ఫోటోలుకు పాలాభిషేకం

సిర్గాపూర్ విజన్ ఆంధ్ర మే 22 ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై సిర్గాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి వివేక్ ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ రావు పాటిల్, ఉ పసర్పంచ్ బిక్షపతి, కృష్ణ (ఎస్సీ సెల్), శ్యాం పాటిల్, లోద్దా హనుమంతు, గంగారం పాటిల్, మంగలి రవి, వార్డు మెంబర్ లింగం, జమీల్, జుబేర్, విట్టల్ రావు, నర్సింలు, పులి రాములు, కొల బాలయ్య, అంబదాస్, కిషోర్, కరీం, మక్షుద్ తదితరులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి మే 22(విజన్ ఆంధ్ర): స్వర్ణగిరిలోని విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.

ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు



దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కలలను నిజం చేసే దిశగా పనిచేస్తుంది

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి మే 22(విజన్ ఆంధ్ర):

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా భువనగిరి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ప్రతి వారం ఒక్కో శాఖపై సమీక్ష నిర్వహిస్తూ, లోటుపాట్లను సరిదిద్దుతూ సమన్వయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కామ్, పేపర్ లీక్, ఫోన్ ట్యాపింగ్ వంటి ఘటనలు జరిగాయని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం పేదల కలలను నిజం చేసే దిశగా పనిచేస్తోందని తెలిపారు.

భువనగిరి జిల్లాలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ



కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి, ఎమ్మెల్యే నిధులను విద్య, వైద్య రంగాలకు వినియోగిస్తున్నామని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.4,500 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు.భువనగిరి జిల్లా ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు.ప్రజల 20 ఏళ్ల కల అయిన జూలూరు -- రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.18. 5 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.మూసి నది మధ్యలో ఉన్న భీమలింగేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ అభివృద్ధికి ఆధ్యాత్మికతను జోడిస్తూ ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.జూన్ 2 నుంచి పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో విజయం సాధిస్తున్నామని పేర్కొన్నారు.భువనగిరి జిల్లాకు ఐటీ సంస్థలను తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్‌కు అత్యంత చేరువలో ఉన్న భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. సర్పంచుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు ఉ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ , రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి ,భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేష్ చిస్తి, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మధుసూదన్



స్టేషన్ ఘన్‌పూర్, మే 22, (విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీ జంట పట్టణం శివునిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి గుగులోతు మధుసూదన్ జాతీయ స్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ తెలిపారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుండి 30 వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడని అన్నారు. మే 24 నుండి 29 వరకు ఒడిస్సాలోని భువనేశ్వర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. మధుసూదన్ క్రీడల్లో మంచి ప్రతిభ, క్రీడా నైపుణ్యాన్ని కనబరిచి విజయం సాధించాలని పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా బేస్ బాల్ సెక్రటరీ నరేష్, ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి, కౌన్సిలర్ గుర్రం హరినాథ్, పూర్వ విద్యార్థులు రాధిక, జొన్నల రాజేశ్వర్, యంజాల ప్రభాకర్, నాగ బండి వెంకట్రామ్ నర్సయ్య, పాలకుర్తి సోమశేఖర్, గోలి రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఐదవ రోజుకు చేరుకున్న ఐకెపి వివోఏ ల సమ్మె



కల్లూరు, మే 22(విజన్ ఆంధ్ర ) పట్టణం లోని ఐకెపి కార్యాలయం వద్ద ఐకెపి వివో ఏలు ఆధ్వర్యంలో 18వ తేదీ నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మె 5వ రోజుకు చేరుకుంది. కనీస వేతన చట్టం అమలు చేయాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు పరచాలని, నేరుగా వేతనం వివోఏల ఖాతాలో జమ చేయాలని, అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని,58 జీవోను సవరించాలని, కోరుతూ గత ఐదు రోజులుగా ఐకెపి కార్యాలయం ముందు నిరవధిక సమ్మె వి ఓ ఏ లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘ అధ్యక్షులు వేము నాగమణి, కార్యదర్శి కే. నీలవేణి, నాయకులు రమాదేవి, విజయలక్ష్మి, శ్రీదేవి ,దేవమణి ,మల్లికా, వెంకట్రావమ్మ ,అరుణ, రజిత ,సుమలత, పద్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఏజిపి నియామకానికి న్యాయవాదులు దరఖాస్తు చేసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, మే 22, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) నియామకానికి అర్హులైన న్యాయవాదులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కలెక్టర్ మాట్లాడుతూ ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అనుభవం, అర్హత పత్రాలు మరియు ఇతర వివరాలతో తమ దరఖాస్తులను నిర్ణీత గడువు మే 26 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం తరఫున న్యాయపరమైన వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించగల న్యాయవాదులను ఎంపిక చేయడం ఈ నియామక ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పూర్తి వివరాలకు బార్ కౌన్సిల్ లేదా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం అధికారులను సంప్రదించాలని సూచించారు.



# నామినేటెడ్ పదవులలో మాదిగలకు అవకాశం కల్పించాలి

### - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ప్రభుదాస్



జన్నారం, మే 22 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవులలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జన్నారం మండల అ ధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ అన్నారు. శుక్రవా రం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రకటించిన మండల అధ్యక్ష పదవుల లో అధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్కరికీ కూడా అవకాశం కల్పించక పోవడం శోచనీయం అని అన్నారు.సామాజిక న్యాయం అనే ముసుగు లో బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే పార్టీ అ ని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్రల మాదిగలకు ప్రాధాన్యత ఎందుకు ఇవ్వలేదో సమా ధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వెంట నే మండల అధ్యక్ష పదవులలో, నామినేటెడ్ పద వులలో మాదిగలకు అవకాశం కల్పించకపోతే మా దిగల తిరుగుబాటు తమ పార్టీకి నష్టం కలిగించే వి ధంగా వుంటుందని కాంగ్రెస్ పార్టీని నిలదిస్తూ భవి ష్యత్ కార్యాచరణ ద్వారా మా నిరసనతో సమా జం ముందు ఎండగడుతూ మాదిగల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరికి తగిన గుణపాఠం చెబుతామని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నా యకులు ఆదర్శ కళజాత లింగంపెల్లి రాజలింగు, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలు, ఆర్ పి ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు మోతె పురుషోత్తం తదిత రులు ఉన్నారు.

# తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు..

కుకునూరుపల్లి, మే 22,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, తరుగు పేరుతో ల్ ఇష్టానుసారంగా కటింగ్ వ్యవస్థను అరికట్టాలని, రానున్న ఋతుపవనాలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీసం సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని , గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన రైతులకు వెను వెంటనే అకౌంట్లో డబ్బులు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోనాల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొరారం కృష్ణ, మండల కోశాధికారి మల్లిపెద్ది రమేష్ , బూత్ అధ్యక్షులు రమేష్ యాదవ్, గాండ్ల భాను, కార్యకర్తలు లస్కరి శ్రవణ్, అఖిల్, బోనగిరి చందు, రొయ్యల స్వామి, కుక్కల మధు తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న చెంత భక్తి ప్రవాహం

# 34 రోజుల్లో కోటి దాటిన కానుకల వర్షం

మల్యాల, మే 22 (విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో కోటి దాటింది. గత 34 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా.. రూ. 1,08,66,164 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.?ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి, ఏఈఓ హరిహర్నాథ్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమౌళిల పర్యవేక్షణలో ఈ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, ధర్మేందర్, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ పాల్గొన్నారు. లెక్కింపు వద్ద ఏఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్ళు, హోంగార్డులు భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించగా.. తిరుపతి అన్నమయ్య సేవా సమితి సభ్యులు లెక్కింపు సేవలో భాగస్వాములయ్యారు.

## సరస్వతి నవరత్నమాల హారతి ప్రత్యక్ష ప్రసారం..!

మహాదేవపూర్ మే 22 (విజన్ ఆంధ్ర) : కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల్లో భాగంగా ప్రతి రోజు కాశి పండితులచే నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి ప్రతి రోజు రాత్రి 7.30 గంటల నుండి దేశ, విదేశాల్లో నివసిస్తున్న భక్తులు వీక్షించడానికి వీలుగా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు రాత్రి 7.30 గంటల నుండి నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితుల ద్వారా ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. దాదాపు 45 నిమిషాల పాటు సాగే సరస్వతి నవరత్న మాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులను కాశీ పండితులు ఇస్తున్నారు.

# అంత్య పుష్కరాలలో పరిశుభ్రత పాటించాలి..!

### - ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వలి..!

మహాదేవపూర్ మే 22 (విజన్ ఆంధ్ర) : సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కరాలకు విచ్చేసే భక్తులు వినియోగించిన వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్స్‌లో వేయాలని ఆయన సూచించారు.
పుష్కర ఘాట్లు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశుభ్రతను కాపాడడంలో భక్తులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పుష్కరాలను విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.



# విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం

## ప్రజల ఫిర్యాదుకు స్పందించిన కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి - ఏఈ మల్లేష్



బెల్లంపల్లి మే 22 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 6వ వార్డు ఇంక్లైన్ బస్తీలో నెలకొన్న విద్యుత్ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించారు. ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై సుమారు 50 విద్యుత్ కనెక్షన్లు ఉండటంతో అధిక లోడ్ కారణంగా ప్రతిరోజూ పవర్ ట్రిప్పింగ్ జరుగుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం రాత్రి 11 గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు సమస్యను 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి దృష్టికి తీసుకెళ్లారు.
సమాచారం అందుకున్న వెంటనే కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి రాత్రి బస్తీకి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం లైన్‌మెన్ తిరుపతితో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. శుక్రవారం ఉదయం టీఎస్ఎన్‌పీడీసీఎల్ బెల్లంపల్లి ఏఈ మల్లేశంను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించారు.
ఏఈ మల్లేశం తన సిబ్బందితో కలిసి ప్రాంతానికి చేరుకుని ట్రాన్స్‌ఫార్మర్ పరిస్థితిని పరిశీలించారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా అదనంగా మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి, రెండు ట్రాన్స్‌ఫార్మర్ల తో ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ కు 25 కనెక్షన్లు కేటాయించారు. దీంతో విద్యుత్ లోడ్ తగ్గి పవర్ ట్రిప్పింగ్ సమస్యకు చెక్ పడింది.
సమస్యను వెంటనే పరిష్కరించిన కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి, ఏఈ మల్లేశం, విద్యుత్ శాఖ సిబ్బందికి బస్తీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన..!

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..!

మహాదేవపూర్ మే 22 (విజన్ ఆంధ్ర) : సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలకగా, స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ పాల్గొన్నారు.

---

## భానుడి భగభగతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### -- మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్



స్టేషన్ ఘన్‌పూర్, మే 22, (విజన్ ఆంధ్ర) : మే నెల చివరి వరకు కొనసాగనున్న భానుడి భగభగతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో చైర్మన్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండలో తిరగడం వలన వడదెబ్బ తగిలే అవకాశం ఉందని అన్నారు. అత్యవసరం ఉంటే తప్పా బయటికి రాకూడదని వచ్చినా నెత్తికి రుమాలు, టోపీ, చలువ అద్దాలు ధరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరు మజ్జిగ, నిమ్మరసం, వివిధ రకాల పండ్ల రసాలు తీసుకుంటూ తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని అన్నారు. ఎండలతో ఎవరికైనా తల తిరగడం, వాంతులు అనిపిస్తే ఓఆర్ఎస్ ద్రావణం త్రాగించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి తగిన చికిత్స అందించేలా సహకరించాలని తెలిపారు. ఎండల తీవ్రత వల్ల వ్యవసాయ రంగానికి అగ్ని ప్రమాదాలు పెను ముప్పుగా మారుతున్నాయని అన్నారు. రైతులు పంటల వ్యర్థాలకు నిప్పు పెట్టకుడదని తెలిపారు. పలు చోట్ల రైతుల నిర్లక్ష్యం, కరెంట్ వైర్ల కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించవచ్చని ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్ కోరారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ

# సారపాక పెద్ద మసీదును సందర్శించిన సర్పంచ్



బూర్గంపాడు మండల ప్రతినిధి మే 22 (విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ
సారపాక పెద్ద మసీదును సందర్శించిన సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు
శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లిం సోదరులతో ప్రత్యేక భేటీ సారపాకలోని స్థానిక పెద్ద మస్జిద్ (మస్జిదే దావత్)ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల గారి ఆదేశాల మేరకు సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మరియు మస్జిద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ సందర్శించారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ అనంతరం మసీదుకు విచ్చేసిన సర్పంచ్ మరియు మహమ్మద్ ఖాన్ గారికి ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు అక్కడ ఉన్న ముస్లిం పెద్దలను, సోదరులను ఆలింగనం చేసుకుని సౌభ్రాతృత్వాన్ని చాటుకున్నారు. అనంతరం మస్జిద్ కమిటీ సభ్యులతో కలిసి మసీదుకు సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ ప్రతినిధులు సర్పంచ్ మరియు జిల్లా మైనార్టీ అధ్యక్షుల దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు.
ఈ మసీదు నిర్మించి సుమారు 30 నుండి 40 సంవత్సరాలు అవుతోంది. ప్రస్తుతం మసీదు నిర్వహణ అంతా ముస్లిం కుటుంబాల నుంచి వచ్చే చందాల ద్వారానే సాగుతోంది. ఆ చందాల డబ్బులు కేవలం మస్జిద్ ఇమామ్, మౌజన్ల జీతాలు ఇవ్వడానికే సరిపోతున్నాయి. మసీదుకు వేరే ఎక్కడి నుంచి కానీ, ఎలాంటి ఆదాయ వనరులు లేవు" అని వివరించారు. కావున మస్జిద్ అభ్యున్నతికి పాటుపడాలని, ముస్లిం సోదరులకు తగిన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.
దీనిపై సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్,సానుకూలంగా స్పందిస్తూ.. మసీదు సమస్యలను వెంటనే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి మరియు మసీదు అభ్యున్నతికి, అవసరమైన నిధుల మంజూరుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కాజా, వలి భాయ్, సయ్యద్ అహ్మద్, సుభాని, మహబూబ్ ఖాన్, అజీజ్, ఎక్స్ ఎం ఓ ఖాసిం, హాజీ షరీఫ్, పాష, సలీం, తజ్జు, సాలార్ పాషా, రెహమాన్ షరీ, ఇమ్రాన్ మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు, మరియు స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి దర్శించుకున్న.. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు..!

మహాదేవపూర్ మే 22 (విజన్ ఆంధ్ర) త్రివేణి సంగమంలో గురువారం పుష్కర స్నానాన్ని రాష్ట్ర గవర్నర్ దంపతులు రాత్రి సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావు, ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు. గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రాలు, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహూకరించారు. అనంతరం స్టాళ్లలో ఏర్పాటు చేసిన దసలి పట్టు వస్త్రాల స్టాలు సందర్శించారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టస్సార్ పట్టు వస్త్రాలు తయారీ విధానం గవర్నర్ కు వివరించారు.
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, సరస్వతి ఘాట్ వద్ద జరుగుతున్న కాశీ పండితుల నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యాధునికు అద్దం పడుతున్నా యని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించి, అమ్మ కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు

లక్షెట్టిపేట : మే 22 :( విజన్ ఆంధ్ర ) : మున్సిపాలిటీలోని కరీంనగర్ చౌరస్తా తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో పోలీసులు నార్కోటిక్ డాగ్ చే విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది. గంజాయి రహిత రాష్ట్రముగా తీర్చిదిద్దడమే భాగంగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కరీంనగర్ చౌరస్తాలోని పలు పాన్ షాపులు హోటల్లు దాబాలతో పాటు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపతి సురేష్ మాట్లాడుతూ... ఎవరైనా గంజాయి డ్రగ్స్ లాంటివి విక్రయించిన వాటికి అలవాటు పడ్డ కేసులు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ కు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ చూపాలని ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత బంగారు భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందన్న విషయం గుర్తుపెట్టుకోవాలని వాళ్లను మంచి మార్గంలో నడిపించడంలో పోలీసులకు సహకరించి గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్ తో పాటు పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నిండి ఉన్న విద్యార్థులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి :

## - ఏపీడి మధులత ఏపీఓ రామ్మోహన్

చౌటకూర్ మే 22 మే ( విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలం పరిధిలోని వెండికొల్, తాడిదన్‌పల్లి గ్రామాల్లో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను స్పెషల్ ఆఫీసర్ మధులత ఈరోజు పరిశీలించారు. పనుల నిర్వహణ, కార్మికుల హాజరు, పనుల పురోగతి తదితర అంశాలను ఆమె స్వయంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మధులత మాట్లాడుతూ వేసవి సెలవుల నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా పనుల్లో పాల్గొంటే తమ వ్యక్తిగత ఖర్చులకు అవసరమైన డబ్బును సంపాదించుకోవచ్చని తెలిపారు. అలాగే ఉపాధితో పాటు కష్టపడి పనిచేసే అలవాటు కూడా ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడమే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రధాన



ఉద్దేశమని, ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందుతోందని తెలిపారు. పనుల వద్ద కూలీలు తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అలాగే పనుల్లో నాణ్యతను కాపాడాలని, మస్టర్ నమోదు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు.

# శ్రీ కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకున్న..! ఖమ్మం జిల్లా మధిర జడ్జి కల్పనా...!

మహాదేవపూర్ మే 22 (విజన్ ఆంధ్ర) సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఖమ్మం జిల్లా మధిర జడ్జి కల్పనా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలకగా, స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్

## – ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ

చౌటకూర్ మే 22 (విజన్ ఆంధ్ర) మండలంలోని శివంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ 12వ రోజు గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ సృజనాత్మక కార్యక్రమాల్లో ఆసక్తిగా పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేకంగా డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. చిన్నారులు తమ ఊహాశక్తిని రంగుల రూపంలో ఆవిష్కరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తోందన్నారు. విద్యతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు వంటి అంశాల్లో కూడా పిల్లలు చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. క్యాంప్‌లో ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు కొత్త విషయాలను నేర్పిస్తున్నామని పేర్కొన్నారు. డ్రాయింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామని ఆమె తెలిపారు. విద్యార్థులు కూడా ఎంతో ఆనందంగా పాల్గొంటూ తమ ప్రతిభను ప్రదర్శించడం సంతోషకరమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన



మార్గదర్శకత్వం అందించారు.
సమ్మర్ క్యాంప్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు సృజనాత్మకతను అభివృద్ధి చేస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.

# తిరుపతిని అర్బన్ మోడల్ సిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం..

## టిడిపి రాష్ట్ర నేత డాక్టర్ 'కోడూరు' చేపట్టిన ప్రయత్నాలకు ప్రభుత్వం సానుకూలం...

## నగర అభివృద్ధిపై మంత్రి లోకేష్, సీఎమ్ఓ అధికారుల సానుకూలం..

తిరుపతి, మే 22 : తిరుపతి ని ఆధ్యాత్మిక నగరంతో పాటు ఐటీ హబ్, మోడల్ అర్బన్ సిటీగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమని టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం చెప్పారు. గత మూడు రోజులుగా అమరావతిలో టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి ప్రద్యుమ్న,ఇతర అధికారులతో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పలుమార్లు కలసి తిరుపతి ని మోడల్ సిటీ తో పాటు ఐటీ హబ్ గా తీర్చిదిద్దే విధంగా సుదీర్ఘంగా చర్చించారు. అందుకు మంత్రి నారా లోకేష్ తో పాటు సీఎంఓ అధికారులు కూడా సుముఖత వ్యక్తం చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో శుక్రవారం విజయవాడలోని ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న ను డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తో పాటు రాష్ట్ర నేతలు పుష్పావతి యాదవ్, కృష్ణ యాదవ్ కలిసి



తిరుపతి నగరంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, అభివృద్ధికి చెప్పడాల్సిన పనులపై సుదీర్ఘంగా ప్రద్యుమ్నతో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం చర్చించారు.

ప్రతిపాదించిన ప్రధాన అంశాలు ఇవే....

... తిరుపతిని స్పిరుచువల్ క్యాపిటల్, ఐటి ఇన్నోవేషన్ హబ్, క్లీనెస్ట్ పిలిగ్రిమ్ సిటీగా అభివృద్ధి చేయడం..

... నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం...

... నగరపాలక సంస్థ పరిధిలోని ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు, నియంత్రిత వెడ్డింగ్ జోన్ల ఏర్పాటు..

.. రోడ్డు పక్కన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ఈట్ స్ట్రీట్ జోన్లను ఏర్పాటు చేయడం...

... తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో 'ఫ్లెక్సీల ఫ్రీ తిరుపతి' అమలు ద్వారా నగర శుభ్రత క్రమశిక్షణ పెంపు...

.. ఈ– షటిల్ ( ఎలక్ట్రిక్ మొబిలిటీ ) ప్రాజెక్టు ఏర్పాటు చేసి ఆధునిక రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం.

వంటి కార్యక్రమాల అమలుకు కార్యాచరణ రూపొందించడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాలపై టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి ప్రద్యుమ్నతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అందుకు వారు సానుకూలత వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కు హామీ ఇచ్చారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యూరు



మల్హర్ , మే 22 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఇటీవల మరణించిన తోట బాల లక్ష్మక్క కుటుంబ సభ్యులను కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ శుక్రవారం పరామర్శించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, శీను బాబుల ఆదేశాల మేరకు ఆమె బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇస్తూ, కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తా, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటేష్, యూత్ అధ్యక్షులు లాకావత్ రాజేందర్, మాజీ యూత్ అధ్యక్షులు పెరుమండ్ల మల్లేష్, హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు కోమటి లచ్చన్న, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, సిద్ది శంకర్, సుంకే వెంకటి, అరవండి మల్లేష్, వేల్పుల రాజేందర్, నీరటి విష్ణు, తోట లక్ష్మణ్, బిస్కుల అశోక్, వేల్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### గార్లపాడు ఫిడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో

## అంతరాయం

బోనకల్, మే 22( విజన్ ఆంధ్ర) రావినూతల విద్యుత్ ఉపకేంద్రం నందు నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ పనిలో భాగంగా ది.23.05.2026( శనివారం ) నాడు గార్లపాడు,రామాపురం, గోవిందపురం ( ఎల్ ) ,లక్ష్మీపురం( ఎల్ ), తూటికుంట్ల గ్రామాల్లో ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని విద్యుత్ ఏఈ. టీ.మనోహర్ తెలియజేశారు.

# ఘనంగా వడ్డేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి వేడుకలు

**ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడు వడ్డేపల్లి నర్సింగరావు బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 22: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వివేకానంద నగర్ కాలనీలోని వీఎన్ఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన కుమారుడు, కూకట్పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వర్గీయ నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ నర్సింగరావు ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందించారని, రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమతో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల స్థానిక నాయకులు, అభిమానులు, కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు కి ఘన నివాళులు అర్పించారు.

# వల్లంకుంట ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

### - జేపీసీ చైర్మన్ పీక కిరణ్



మల్హర్, మే 22 విజన్ ఆంధ్ర : మలహర్ మండల గ్రామాలకు సాగునీరు అందించడానికి వల్లంకుంట ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొయ్యూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వల్లెంకుంట నుండి ముకునూరు వరకు గోదావరి పరివాహక గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయాలన్నారు. బోర్లగూడెంలో 2 టీఎంసీల రిజర్వాయర్ నిర్మించి 15 గ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు. అలాగే ఏఎంఆర్ కంపెనీ కాపురం గ్రామ బాధితులకు సొంత ఇళ్లు నిర్మించి, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పూల్ సింగ్ నాయక్, ఐత బాపు పాల్గొన్నారు.

**నూతన జేఏసీ కమిటీ: కన్వీనర్ గా దేవి భూమయ్య**

మండల కులసంఘాల జేఏసీ కన్వీనర్గా దేవి భూమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కో-కన్వీనర్గా బోయిని రాజన్న యాదవ్, కో-ఆర్డినేటర్లుగా వి.నారాయణ, బి.గట్టయ్య, పి.సమ్మయ్య, ఎం.రాజ్ కుమార్, ఎం.లక్ష్మణ్, వి.సమ్మయ్య, జి.లచ్చన్న, ఓ.సంపత్, బి.శంకరయ్య, డి.కిషన్, ఓ.బ్రహ్మాచారి ఎన్నికయ్యారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ మను చౌదరి, మేడ్చల్ మల్లికాజిగిరి

మేడ్చల్ మల్లికాజిగిరి జిల్లా మే 22, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజా సంక్షేమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు నేరుగా, పారదర్శకంగా అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముందుకెళ్లడమే జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

శుక్రవారం శామీర్ పేట్ మండలంలోని అంతాయిపల్లిలో గల ఎస్ ఎన్ ఆర్ వేద్ కన్వేన్షన్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు.మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధే ముఖ్య ఉద్దేశ్యంగా ప్రభుత్వం ఆలోచన విధానంతో పథకాలు రూపొందించి అమలు పరుస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు సాధిస్తున్న విజయాలను వివరించారు. కుటీర పరిశ్రమలుగా మొదలై హైదరాబాద్ శిల్పారామంలో స్టాల్స్ ఏర్పాటు చేసుకుని లాభాలు ఆర్జించే స్థాయికి ఎదిగారని అన్నారు. పేదరికం, నిరుద్యోగం వంటి అవరోధాలను అధిగమిస్తూ అన్నిరంగాల్లో మహిళలు ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి నిర్వహించడం, గానుగ నూనె తయారీ, సబ్బులు తయారీ, చిరుధాన్యాలు, పండ్ల, కూరగాయల సాగు, అనేక రకాలైన చేతి వృత్తుల్లో మహిళలు రాణించడంపట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

మరోవైపు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, ధాన్యం కొనుగోలు వరకు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ మొదటి విడత పూర్తి చేసుకుని, రెండవ విడత వైపు అడుగులేస్తోందన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు,మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వరి బోనస్, చేయూత పెన్షన్లు, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, మహిళా శక్తి -- బ్యాంక్ లింకేజ్, వడ్డీలేని రుణాలు,కొత్త రేషన్ కార్డులు వంటి ప్రస్తుతం పథకాలే కాకుండా రాబోయే రోజులలో అల్పాహార పథకం (రాగి జావ/పాలు), కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనం, వికలాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం వంటి పథకాల ద్వారా అర్హులకు లబ్ది చేకూర్చుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం వివిధ శాఖలచ అధికారులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరింగా తెలియజేసారు. మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చోప్పున ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీమ్ కింద 24 లక్షల 75 వేల చెక్కును ట్రాన్స్ జెండర్స్ కు అందజేసారు. ముందుగా గృహా నిర్మాణ సంస్థ, సివిల్ సప్లై, జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖ, ఉద్యాన, మెడికల్, ఆర్టీసీ, స్వయం సహాక బృందాల వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు.ఈ జిల్లా స్థాయి కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతి, ఆర్డిఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్ ఆలియాబాదు, ముడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్స్, జిల్లా మార్కెటింగ్, గ్రంథాలయ కమిటీల చైర్మన్ లు నర్సింహులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఐ కమిటి సభ్యులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి హాజరయ్యారు.ఈ జిల్లా స్థాయి కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతి, ఆర్డిఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్ ఆలియాబాదు, ముడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్స్, జిల్లా మార్కెటింగ్, గ్రంథాలయ కమిటీల చైర్మన్ లు నర్సింహులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఐ కమిటి సభ్యులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి హాజరయ్యారు.





## ఇందిరమ్మ ఇళ్ళ ఎంపికలో అక్రమాలపై రీ-సర్వే చేయాలి!

మల్హర్, మే 22 విజన్ ఆంధ్ర : మండలంలోని కోడంపేటలో ఇందిరమ్మ ఇళ్ళ ఎంపిక పారదర్శకంగా జరిగిందంటూ సర్పంచ్ భర్త సరిన్ రావు చేసిన వ్యాఖ్యలను మాజీ ఎంపిటిసి ఏనుగు నాగరాణి-లక్ష్మి నారాయణ తీవ్రంగా ఖండించారు. కమిటీ ఎంపిక చేసిన జాబితా నుండి పేర్లను తానే తొలగించానని ఒప్పుకోవడం ద్వారా ఆయన కమిటీని తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. మా మాట వింటేనే ఇళ్ళు వస్తాయి అనడం ఆయన నైజానికి నిదర్శనమన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ ఎంపికలో అక్రమాలపై రీ-సర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించి లబ్ధిదారుల అసలు పేర్లను బయటపెట్టి, అర్హులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

### మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి మే 22 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం చాకెపల్లి, బుచ్చయ్యపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ..

యాసంగి సీజన్‌లో రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం వారాల తరబడి కల్లాల్లోనే ఉండిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

బెల్లంపల్లి ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా ఎన్నికైన గడ్డం వినోద్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో సిద్ధంగా ఉన్న ప్రతి గింజను ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సుభాష్‌రావు, గణేష్ గౌడ్, మహేందర్, మల్లేష్, సంతోష్, రమేష్, రాజేష్ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగాను శాంతియుతంగా జరుపుకోవాలి

### సీఐ రవీందర్ నాయక్




ముధోల్: 22మే:విజన్ ఆంధ్ర : బక్రీద్ పండుగాను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ గ్రామపంచాయ తీ ఆవరణలో జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు,గ్రామస్తులకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ హిందూ, ముస్లింలు సోదరభావంతో సమన్వయంగా పండుగాలను జరుపుకోవాలన్నారు. గోవధ నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రధాన కూడల వద్ద చెక్ పోస్ట్ వద్ద భద్రతా ఏర్పాట్లు, వాహనాల తనిఖీలు చేస్తున్నామ న్నారు. గోవులను అక్రమరవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ని ఘా పెట్టామన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని సూచించారు. ఎవరికైనా గోవులను తరలిస్తున్న విషయం తెలిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని అన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షబానా ఏజాజోద్దిన్,ఆర్ఐ సత్యనా రాయణ పటేల్, ఎస్సై బిట్ల పెర్సిస్, వీడీసీ అధ్యక్షులు విట్టల్, ఈవో అన్వర్ అలీ,వార్డు సభ్యులు,నాయకులు, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 22: ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభసందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ లోని షిరిడి సాయిబాబా దేవాలయంలో వెంకటేష్ గౌడ్ పేరుమీద హారతి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని సాయి నగర్ (రాఘవేంద్ర నగర్) కాలనీ లోని శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో యువనేత ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనం అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, పాండుగౌడ్, చిన్నోళ్ల శ్రీనివాస్, వాసుదేవరావు, వెంకటేష్, చాణిక్య, హరీష్, కటికరవి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ వివోఏ సమ్మెకు దుర్గం చిన్నయ్య సంఘీభావం



బెల్లంపల్లి మే 22 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయంలో కొనసాగుతున్న ఐకేపీ వి ఓఏ ల నిరవధిక సమ్మెలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐకేపీ వి ఓఏ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణాభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న వి ఓఏ ల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సుభాష్ రావు, గణేష్ గౌడ్, మహేందర్, మల్లేష్, సంతోష్, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను అంగన్వాడి కేంద్రాలకే అప్పగించాలి

### -దాసరి పాండు

భువనగిరి మే 22(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రైమరీ స్కూల్ లను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించాలని, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వివరించారు.సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు పీ ప్రైవేట్ స్కూలును అప్పగించాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ ఈ పి నూతన ఎడ్యుకేషన్ పాలసీ పేరుతో అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేయడానికి చూస్తున్నదని ఇప్పటికే అంగన్వాడి కేంద్రాల సొంత భవనాలు లేక ఉన్నదాంట్లో సౌకర్యాలు లేక అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు జరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించకపోగా ఇన్సూరెన్స్ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్ లాంటి సౌకర్యాలు కల్పించకపోగా కార్మిక చట్టాలు అమలు చేయకపోగా మీ ప్రైమరీ స్కూల్ తీసుకొచ్చి అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేయడంకి చూస్తున్నదని ,ఇప్పటికే పని చేస్తున్న అంగన్వాడి టీచర్లను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నదని ,రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే కంటే ముందు అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక చట్టాలు చట్టాలు కనీస వేతనాలు ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని అంగన్వాడి కేంద్రాల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టి అంగన్వాడి టీచర్లను ఆయాలను ఇబ్బంది పెట్టడం జరుగుతుందని, ఇచ్చిన మాటలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఇప్పటికైనా చిత్తశుద్ధితో ఆలోచించి ప్రీ ప్రైమరీ స్కూళ్లను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ నాయకులు వనం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం

**-వడ్ల కొనుగోలులో ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న రైస్ మిల్లర్ల యాజమాన్యం**

**-ప్రభుత్వ మాటలకు, చేతలకు పొంతన లేదు**

**-మిల్లుల వద్ద దిగుమతి కానీ ధాన్యం, రెండు నెలలుగా మార్కెట్ లోనే పడిగాపులు కాస్తున్న రైతులు**

**-రాజకీయ నాయకుల లాగా అధికారుల ప్రకటనలు**

**-జిల్లా రైతాంగ సమస్యలపై అఖిలపక్షాన్ని పిలవాలి**


**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్**

భువనగిరి మే 22(విజన్ ఆంధ్ర) : వడ్ల కొనుగోలులో రైతులను నిలువు దోపిడి చేస్తున్న, సర్కార్ పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ లో గల ప్రాథమిక సహకార సంఘం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా



వ్యవహరిస్తున్నారనిన్నారు. జిల్లావ్యాప్తంగా రైతుల వడ్ల కొనుగోలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారనిన్నారు. ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదనిన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్ల ఎగుమతి చేయక రెండు నెలలుగా మార్కెట్ లోనే పడిగాపులు కాస్తున్నమని, మిల్లర్ల యాజమాన్యం ఒక్క లారీ దిగుమతి కోసం ఆరు రోజుల సమయం తీసుకోవడంతో లారీల కొరత ఏర్పడి వడ్ల కొనుగోలు ఆలస్యం జరుగుతుందని తెలిపారు. వడ్ల కొనుగోలులో రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారనిన్నారు .రైతుల సమస్యలను సిపిఎం బృందం ప్రాథమిక సహకార సంఘం కమిటీ చైర్మన్ కు రైతుల సమస్యలను ఫోన్లో తెలియజేయడం జరిగింది అని తెలిపారు .జిల్లా రైతాంగం ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు రాజకీయ నాయకులగా ప్రకటనలు ఇస్తున్నారనిన్నారు. వడ్ల కొనుగోలు జరగకపోవడంతో రైతులు వాతావరణ మార్పులతో బెంబేలెత్తుతున్నారనిన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని వడ్ల కేంద్రాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రైస్ మిల్లర్ల యాజమాన్యం వడ్ల కొనుగోలు విషయంలోతీరు మార్చుకోవాలని, లారీల కొరతను లేకుండా చూడాలని,జిల్లా యంత్రాంగం స్పందించి వడ్ల కొనుగోలును వేగవంతంగా చేపట్టాలనిన్నారు. జిల్లా రైతాంగ సమస్యలపై అఖిలపక్షాన్ని పిలవాలని కోరారు. జిల్లా రైతాంగ సమస్యలను తీర్చకుంటే పెద్ద ఎత్తున జిల్లావ్యాప్తంగా పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శ వర్గ సభ్యులు వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, సిపిఎం నాయకులు వల్దాస్ వెంకటేష్, బండి రవి, రైతులు నరాల బాల నర్సమ్మ, కుచ్చుల హనుమంతు, కుచ్చుల బాలయ్య, జంగప్ప, నరసింహ, కృష్ణ పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ బాగు చేయించుకోవడాని వచ్చి వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి



జన్నారం, మే 22 (విజన్ ఆంధ్ర) : సెల్ ఫోన్ బాగు చేయించుకోవడాని వచ్చి వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపిన వివరా ల ప్రకారం ఉట్నూరు మండలంలోని ఘన్పూర్ గ్రా మానికి చెందిన కోవా కిరణ్ కుమార్( 27)అనే వ్య క్తి గురువారం రోజున ఉదయం పనికి వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం తన సెల్ ఫోన్ పాడైంది బాగు చేయించుకొని వస్తానని తన అన్న కోవా సుంగుతో చెప్పి జన్నారం వచ్చాడని ఈ క్రమంలోనే వడదెబ్బ తగిలి కిరణ్ శుక్రవారం ఉదయం మండల కేంద్రం లోని బస్టాండ్ ప్రాంతంలో మృతి చెందినట్లు మృ తుని అన్న కోవా సుంగు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా ఎండలు ఎక్కువగా ఉన్నం దున అత్యవసరమైతేనే బయటకు రావాలని అలా వచ్చినప్పటికి ఎండబారిన పడకుండా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు.

## ముసిపల్ లో ప్రైవేటు చెత్త సేకరణ ఆటోలను వెంటనే రద్దు చేయాలి

**--కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం కనీస వేతనాలు రూ. 2,2500 వేలు చెల్లించాలి.**

**--మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్.**



తాండూరు, మే 22 (విజన్ ఆంధ్ర) తాండూరు మున్సిపల్ చెత్త సేకరణ కోసం ప్రైవేటు ఆటోలను పెట్టడాని వెంటనే రద్దు చేయాలని అదే విధంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం కనీస వేతనాలు 2,2500 వేలు చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం తాండూర్ పట్టణంలో మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని చెత్త సేకరణ కోసం ప్రైవేట్ ఆటోలు పెట్టడాని వెంటనే రద్దు చేయాలని పట్టణ ప్రజలపై చెత్త పేరుతోనే కొత్త పన్నులు వేసే విధంగా ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ డ్రైవర్లకు కనీస వేతనం 22,500, వర్కర్లకు 19500 ఇవ్వాలని అన్నారు. జీవో 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని ప్రతి నెల ఒకటో తేదీ కార్మికులందరికీ జీతాలు చెల్లించాలని అన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులలో వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఒకరికి తీసుకోవాలని కొంతమందికి పెండింగ్ జీతాలు చెల్లించాలి ఈఎస్ఐపీఎఫ్ లో ఉన్నటువంటి కార్మికుల పేర్లని సవరించాలని రెగ్యులర్ జవాన్లని నియమించి కార్మికులకు పనిభారాన్ని తగ్గించాలనారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు ఇవ్వకపోవడంతో వస్తున్న వేతనాలు కూడా రెగ్యులర్ గా రాకపోగా కార్మికుల కుటుంబాల్లో అనేక ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని దీనితో పాటు వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక అధికారులు మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులకు రెగ్యులర్ గా వేతనాలు చెల్లించాలని సౌకర్యాలు కల్పించాలని చట్టపరమైన సౌకర్యాలు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తాండూర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వర్కింగ్ నరేష్, కార్యదర్శి డి వెంకటేష్, ఎం బలరాం, నర్సిములు, అయిబ్, ప్రకాష్, ఆశప్ప, డి లక్ష్మణ్, జి నర్సిములు, బి వీరేశం, కే శంకర్ జయ శివకుమార్ ఎన్ వెంకటప్ప ఎం పవన్ టి మహేష్ ఏం చిన్నడి శ్రీనివాస్ ఎన్ రాములు డి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేని పాఠశాలల్లో అడ్మిషన్లు చేయొద్దు: ఖానపురం రాజేష్

చేవెళ్ల, మే 22 (విజన్ ఆంధ్ర): పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించే ముందు ఆ విద్యాసంస్థలకు ప్రభుత్వ అనుమతులు, బస్సులకు పర్మిట్లు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని పీడీఎస్యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానపురం రాజేష్ సూచించారు. శుక్రవారం ఆయన 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు చేయడం వల్ల విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం అవసరమైన మౌలిక వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నాయో తెలుసుకోవాలని తెలిపారు. కొంతమంది కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు భారీ ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని విమర్శించారు. సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ పేర్లతో తల్లిదండ్రులను ఆకర్షిస్తూ అధిక రుసుములు వసూలు చేస్తున్నారని అన్నారు. అడ్మిషన్ సమయంలో చెల్లించిన ప్రతి ఫీజుకు రసీదు తీసుకోవాలని, నిబంధనలు పాటించని పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తున్నాం: డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.తిరుపతి

భూపాలపల్లి జిల్లా రేగొండ,మే 22,( విజన్ ఆంధ్ర )..రేగొండ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ )రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.తిరుపతి తెలిపారు. శుక్రవారంరేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామ ప్రజా సమస్యలపై భూపాలపల్లి మరియు రేగొండ మండలంలో పీపుల్స్ డైరీ ప్రతినిధి పనాటి రాజు ప్రశ్నించినందుకు జర్నలిస్టుపై రాజకీయ నాయకుడు భౌతికదాలకి పాల్పడడం సిగ్గుమాలిన చర్య, గ్రామ సమస్యలపై ప్రశ్నిస్తే తప్పేంటని, సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి చేయడం హేయమైన చర్య అని, ప్రశ్నించే జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని, గతంలో ప్రభుత్వాలు చట్టం చేసిన అమలుకు నోచుకోవడం లేదని, జర్నలిస్టులపై దాడులు చేస్తే కఠిన చర్యలు అమలు చేస్తామన్న పోలీసు నిబంధనలను పాటించాలని, జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి డిమాండ్ చేశారు.






ఉద్యోగ భద్రత కోరుతూ వివోఏల

## నిరవదిక శాంతియుత సమ్మె

నిర్మల్ మే 22. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలో ఐకెపి వివోఏలు తమ న్యాయపరమైన డిమాండ్ ల సాధన కోసం శుక్రవారం నుండి నిరవదిక శాంతియుత సమ్మెకు దిగారు. గత 25 ఏళ్లుగా వివోఏ లుగా పనిచేస్తున్న తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, 20 వేల వేతనం చెల్లించాలని, అర్హులైన వివోఏ లకు సిసి లుగా పదోన్నతి కల్పించాలని, ఆరోగ్య భీమా 20 లక్షలకు చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. తమతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తోందని ప్రభుత్వం ఏదో ఒక భరోసా ఇస్తుందన్న భావనతో దశాబ్దాలుగా పనిచేస్తున్నామనీ పేర్కొన్నారు. ఈ సమ్మెలో మండల వివోఏ ల అధ్యక్షులు నాగుల ప్రభాకర్ తో పాటు సంతోష్, రాజేశ్వర్, నర్మద, గోదావరి, తదితర మండల వివోఏ లు అందరూ పాల్గొన్నారు. క శాంతియుత సమ్మె

## బెల్లి లలితక్క విగ్రహ స్థల పరిశీలన

భువనగిరి మే 22(విజన్ ఆంధ్ర): తెలంగాణ గాన కోకిల, భువనగిరి ముద్దుబిడ్డ బెల్లి లలితక్క 52వ జయంతిని పురస్కరించుకొని భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేయనున్న వారి విగ్రహానికి కావలసిన స్థలాన్ని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , లలితక్క కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు, అమరుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , కె. కేశవరావు అధ్యక్షతన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన విషయాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేష్ చిస్తి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి రవికుమార్, భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

# యువత బహుజన సమాజ్ పార్టీకి అండగా ఉన్నారు

### దేశంలో కాక్రోజ్ జనతా పార్టీ దూసుకుపోతున్నది

### బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 22 : దేశంలో కాక్రోచ్ జనతా పార్టీ దూసుకుపోతున్నదని వచ్చే ఎన్నికలలో యువత బహుజన సమాజ్ పార్టీకే అండగా నిలుస్తున్నారని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆరు రోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ దేశంలోని నిరుద్యోగులు ఆర్టిఐ కార్యకర్తలుగా, జర్నలిస్టులుగా, లాయర్లుగా బొద్దింకలవలె పరాన్న జీవులుగా ఒకరి మీద ఆధారపడి బతుకుతూ వ్యవస్థను ఇబ్బంది పెడుతున్నారని మాట్లాడటం జరిగిందన్నారు. ఈ మాటలు విని మహారాష్ట్రకు చెందిన అభిజిత్ దుల్కే ఎంతో నిరాశ చెంది కాక్రోచ్ జనతా పార్టీ అని ఇన్స్టాగ్రామ్ లో ఒక అకౌంట్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన యువత ఇట్టి పార్టీకి ఐదు రోజులలోనే బిజెపికి,కాంగ్రెస్ కి ఉన్న ఫాలోవర్ల కంటే రెండు కోట్ల వరకు ఫాలోవర్స్ చేరుకున్నారన్నారు. నిరుద్యోగం,అవినీతి,నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల, సుప్రీంకోర్టు జడ్జిలు రిటైర్మెంట్ రాగానే రాజ్యసభ ఎంపీలు ఇవ్వడం, ఎమ్మెల్యేల ఫిరాయింపులు, చట్టసభలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇంకా చాలా విషయాలను మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందని,ఇట్టి సమస్యల విషయంలో ప్రధాన మీడియా వ్యవస్థ కూడా పనిచేయకపోవడం వల్ల, ప్రధాన వ్యవస్థలు ఈడి, సిబిఐ, ఇంకా రకరకాల చట్టవ్యవస్థలు సరైన దిశలో పనిచేయకపోవడం ఈ కాక్రోచ్ జనత పార్టీకి దేశ నిరుద్యోగ యువతకు వేదికగా మారిందన్నారు. బిజెపి,, కాంగ్రెస్ ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే యువత పెద్ద ఎత్తున ఈరోజు ఈ ఆప్షన్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. నియోజకవర్గం మంత్రి పొన్నం అత్యవసర సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో యువత మద్దతుతో, వారి యొక్క ఆలోచన విధానంతో ముందుకు వెళుతున్న బిఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గెలుస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు శంకర్,, సుధాకర్, శరత్ పాల్గొన్నారు.

# కలప డిపోలో నేడు టేకు నాన్ టేకు వేలం పాట

జన్నారం, మే 22 (విజన్ ఆంధ్ర) : కలప డిపోలో నేడు టేకు నాన్ టేకు వేలం పాట నిర్వహించను న్నట్లు జన్నారం ఎఫ్ డి ఓ రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం రోజున ఆయన మాట్లాడుతూ కవ్వాల్ పులుల పరిరక్షణ కేంద్రం పరిధిలోని జన్నారం డివి జన్ కు చెందిన మండలకేంద్రంలోని కలప డిపోలో శనివారం ఉదయం 11 గంటలకు టేకు నాన్ టేకు లతోపాటు మారుజాతి కలప బహిరంగ వేలంపా ట నిర్వహించనున్నట్లు తెలిపారు. కలప కొనుగో లుదారులు, ప్రైవేటు టింబర్ డిపోల వారు, కలప సంబంధిత వృత్తిదారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు...

**బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశంలో సీపీ..**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిర్విరామంగా దాడులు..**

**అవసరమయితే పి.డి యాక్ట్ నమోదు..**



బోధన్, మే 22(విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య శు క్రవారం బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని, చెక్ పోస్ట్ ల వద్ద 24గంటలు వాహనాల తనిఖీలు చేయాలని, సిబ్బంది అలసత్వం పనికిరాదన్నారు. ముఖ్యంగా హత్య, హత్యాయత్నం, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు,డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, పేకాట, గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, రౌడీషీటర్లు, పాత నేరస్తులు, బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. బోధన్ సబ్ డివిజన్ మహారాష్ట్ర సరిహద్దు వరకు ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరచుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని, అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిబుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో బోధన్ ఏ.సి.పి. శ్రీనివాస్, సి.టి.సి.ఏ.సి.పి.రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జి.మల్లేష్, సి.సి. ఆర్సి ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య, సి.ఐలు, ఎస్హెచ్ఓలు, ఎస్సైలు, ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మే 22 (విజన్ ఆంధ్ర) తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా శ్రీశైలంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ భ్రమరాంబను దర్శించుకుని స్వామి వారి అభిషేక పూజలో పాల్గొన్నారు. అనంతరం మీ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో తాండూర్ నియోజకవర్గంలోని ప్రజలు అందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

## కొయ్యూరులో వి.ఓ.ఏల ధర్నా

మల్హార్, మే 22 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ మండల సమైక్య కార్యాలయం ఎదుట శుక్రవారం గ్రామైక్య సంఘ సహాయకులు విఓఏలు ధర్నా నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరవధిక దీక్షలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెర్ప్ఉద్యోగులుగా గుర్తించి హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. గౌరవ వేతనం కాకుండా నెలకు రూ. 20,000/ – కనీస వేతనం ఇవ్వాలని, అర్హులైన వారికి సిసిలు గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. 58 ప్రభుత్వ ఉత్తర్వుల జీవో సవరించాలని, రూ. 20 లక్షల ఉచిత ఆరోగ్య, సాధారణ బీమాతో పాటు విధులకు ట్యాబ్ సౌకర్యాలు, స్పష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వి ఓ ఏ ల ం పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ గురుకులాల్లో అకాడమిక్ పోస్టులను కాపాడాలి

వేములవాడ ఆర్ సి మే 22 (విజన్ ఆంధ్ర) సాంఘిక సంక్షేమ గురుకులాల భవిష్యత్తు కోసం అకాడమిక్ పోస్టులను పరిరక్షించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపక సంఘం (టీజీఎస్.డబ్ల్యుఆర్ఈటిఎల్ఎ) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఏనుగుల సంతోష్ ప్రభుత్వాన్ని కోరారు. వారు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, గతంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ చొరవతో గురుకులాలలో ప్రిన్సిపల్స్‌కు పదోన్నతుల ద్వారా డిప్యూటీ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లు (ఆర్.సి.ఓ), జోనల్ స్థాయి అధికారులుగా అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. దీంతో విద్యా పరిపాలనలో అనుభవం కలిగిన ప్రిన్సిపల్స్ కీలక పాత్ర పోషించి గురుకులాల అభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు.

అయితే 2018 తర్వాత డిప్యూటీ సెక్రటరీ (అకాడమిక్) పోస్టుల్లో మినిస్టీరియల్ సిబ్బందిని ప్రవేశపెట్టడం వల్ల అకాడమిక్ పోస్టుల అసలు ఉద్దేశ్యమే దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అకాడమిక్ పోస్టులను పూర్తిగా బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులాలు ఎస్సీ, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటయ్యాయని, అందుకు అనుభవజ్ఞులైన విద్యావేత్తల నాయకత్వం అత్యంత అవసరమని తెలిపారు. అందువల్ల: అకాడమిక్ డిప్యూటీ సెక్రటరీ పోస్టుల్లో తప్పనిసరిగా ప్రిన్సిపల్స్‌ను




నియమించాలని, సొసైటీ స్టాండింగ్ ఆర్డర్ 1/2017ను యథాతథంగా అమలు చేయాలని, అర్హత కలిగిన సీనియర్ ప్రిన్సిపల్స్‌కే అకాడమిక్ పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాల్లో ఇప్పటికీ అకాడమిక్ పోస్టుల్లో ప్రిన్సిపల్స్ కొనసాగుతుండగా, సాంఘిక సంక్షేమ గురుకులాల్లో మాత్రమే అకాడమిక్ వ్యవస్థను బలహీనపరిచే చర్యలు జరుగడం బాధాకరమన్నారు. త్వరలో జరగనున్న బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో అకాడమిక్ పోస్టులను పరిరక్షించేలా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గురుకులాల భవిష్యత్తు అకాడమిక్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంది. విద్యా వ్యవస్థను కాపాడి గురుకులాల గౌరవాన్ని నిలబెట్టాలని ఏనుగుల సంతోష్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపక సంఘం పేర్కొన్నారు.

## జీవ వైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- అడవుల సంరక్షణతోనే భూమిపై జీవ సమతుల్యత**

**- అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా లయన్ అన్నెం కోటిరెడ్డి పిలుపు**

కుత్బుల్లాపూర్, మే 22 (విజన్ ఆంధ్ర) : భూమిపై ఉన్న సమస్త జీవరాశుల మనుగడకు జీవ వైవిధ్యం ఎంతో కీలకమని పర్యావరణ పరిరక్షణ సమితి ఛైర్మన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడారు. భూమిపై నివసించే మానవులు, జంతువులు, వృక్షాలు, సూక్ష్మజీవుల మధ్య నెలకొనే సహజ సమతుల్యతనే జీవ వైవిధ్యంగా పేర్కొంటారని తెలిపారు. ఈ సమతుల్యత దెబ్బతింటే ప్రకృతి వ్యవస్థలు సంక్షోభంలో పడటమే కాకుండా మానవ మనుగడకూ ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం అడవుల నరికివేత, పెరుగుతున్న కాలుష్యం, అక్రమ వేట, ప్లాస్టిక్ వినియోగం వంటి కారణాలతో అనేక అరుదైన జీవజాతులు అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను కాపాడడం, వన్యప్రాణుల సంరక్షణకు సహకరించడం వంటి చర్యలను అలవాటు చేసుకోవాలని సూచించారు. జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రకృతిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని, జీవ వైవిధ్య సంరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.



# బండి భగీరథ్ చేసిన తప్పుడు పనికి బీఆర్ఎస్ వల్లనే అమ్మాయికి న్యాయం జరిగింది

### బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 22 : బీజేపీ నాయకుల డ్రామలతో బండి సంజయ్ కొడుకు భగీరథ్ ని ప్రజలల్లో పునీతున్నీ చేయడం కలనే అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీపై బూరుద చల్లే ప్రయత్నాలు బీజేపీ నాయకులు పనికట్టుకొని ప్రెస్ మీట్లు పెట్టడం విడ్డురమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ ని తన కుమారుడు బండి సాయి భగీరథ్ తండ్రిని అడ్డుగా పెట్టుకొని తను చదువుకునే విద్య సంస్థలల్లో మంచిగా చదివే విద్యార్థులను చూసి తట్టుకోకుండా అమాయక విద్యార్థులపై దాడులు చేయడం మంచి అలవాటు మా నాయకుని కొడుకుకి ఉందని ప్రెస్ మీట్లు పెట్టి చెప్పుతున్నారా, మంత్రి కొడుకు ఒక్క మైనర్ బాలికపై పలుసార్లు లైంగిక దాడులకు పాలుపడడం, శారీరకంగా మానసికంగా



వేదించడం అనేది మంచి మనిషిగా గుర్తిస్తున్నారా అని ప్రశ్నించారు. తప్పు చేస్తే అతన్ని అరెస్ట్ చేయకుండా తన రాజకీయ బలంతో కొడుకు కోసం ముందస్తు బెయిల్ కోసం పాకులడడం కేసును చూసే జడ్జిని మభ్య పెట్టి బెయిల్ ఇప్పిస్తే జెడ్జి భర్తకు మంచి రాజకీయ పోస్ట్ ఇప్పించడం లాంటి లాభియింగ్ చెసి, తన కొడుకు భగీరథ్ ని కాపాడుకునే ప్రయత్నం చేస్తే మీ నాయకుడు చాల మంచి పని చేసినట్లా అన్నారు. బండి సంజయ్ ని ప్రజలలో కాపాడడం కోసం పత్రిక ప్రకటనలు చేసి కల్పితాలు చెప్పి మైనర్ బాలిక కేసు విషయంలొ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నాయకులు ఒక్కటై కాలయాపన చేసి కేసును నిలబడకుండా చేయడానికి తిరిగి అదే మైనర్ అమ్మాయి పై కేసులు పెట్టి బండి సంజయ్ కుమారుడుని కాపాడే ప్రయత్నాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తించి రోడ్డు పైకి వచ్చి ధర్నాలు రస్తారోకోలు చేస్తే అప్పుడు పోలీసులు కేసు నమోదు చెసి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అధికారకంగా ప్రెస్ మీట్లు పెట్టి బిఆర్ఎస్ పార్టీని తప్పుగా చిత్రికరించడం అనేది సమంజసం కాదన్నారు. తప్పుడు విధానాలపై మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో యుద్ధం చెయ్యడానికి మా పార్టీ కార్యకర్తలు ఎప్పుడు సిద్ధంగా ఉంటారన్నారు.

## ప్రజా హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది : కరికే శ్రీనివాస్



చేవెళ్ల, మే 22 (విజన్ ఆంధ్ర): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని చేవెళ్ల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరికే శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం ఆయన 'విజన్ ఆంధతో' తో మాట్లాడుతూ... రైతు రుణమాఫీ, మహిళలకు ఆర్థిక సాయం, యువతకు ఉద్యోగాల విషయంలో ప్రజలను నిరాశపరిచిందన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పాలకులు స్పందించడం లేదని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల విషయంలో వివక్ష చూపుతోందని ఆరోపించారు. బి ఆర్ ఎస్ పాలనలో సాగునీరు, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాలకు ప్రాధాన్యం లభించిందని గుర్తుచేశారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# ఐదో రోజుకు చేరిన ఐకెపి వివోఏల సమ్మె

### వంటా వార్పుతో నిరసన -- కనీస వేతనం ?25 వేలు ఇవ్వాలని డిమాండ్



మర్పల్లి , మే 22 (విజన్ ఆంధ్ర ) మండలంలో ఐకెపిలో పని చేస్తున్న వివోఏల సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వివోఏలు వంటా వార్పు నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా వివోఏల సంఘం మండల అధ్యక్షుడు కే నర్సింహులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే వివోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వివోఏలకు కనీస వేతనం రూ. 25 వేలు చెల్లించాలని, అర్హత ఉన్న వారికి సీసీలుగా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా సాధారణ భీమా రూ. 20 లక్షలకు పెంచి హెచ్ఆర్సీ వర్తింపజేయాలని, జీవో నెంబర్ 58ను సవరించి సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ఒత్తిడిని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వివోఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశాలనుసారం పాల్వంచ మండలం రూరల్ పరిధిలోని రంగాపురం, తోగూడెం మరియు ఇతర గ్రామపంచాయతీలో శుక్రవారం నాడు ఆది కర్మ యోగి కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజను గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ పథకాలను, సేవలను ఎలాంటి అవినీతి లేకుండా చివరి వ్యక్తి వరకు చేర్చడం మరియు స్థానికంగా నాయకత్వాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఇందులో భాగంగా గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా గ్రామాల్లో నేడు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. ఇటువంటి చక్కటి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాల్సిందిగా పిహెచ్సి వైద్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం పిహెచ్సి వైద్య సిబ్బంది తోపాటు, ప్రభుత్వ వైద్యులు, గ్రామపంచాయతీ సర్పంచు శుభ, కార్యదర్శులు రవి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర దర్యాప్తు జరపాలి

## Aiyf సిద్దిపేట అధ్యక్షుడు రాజ్ కుమార్ డిమాండ్

అ క్కన పేట మే 22 విజన్ ఆంధ్ర : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (ఎజూ)లో జరుగుతున్న అవినీతి, అక్రమ ఆర్థిక లావాదేవీలు, ఐపీఎల్ టికెట్ల బ్లాక్ మార్కెట్ వ్యవహారాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ూా్ఖీ) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

శుక్రవారం హుస్నాబాద్‌లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో పారదర్శకత లేకపోవడం వల్ల క్రీడా రంగంపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోందన్నారు. ఇటీవల తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (ఎజూ) ప్రతినిధులు చేసిన ఆరోపణలు రాష్ట్ర క్రీడా వ్యవస్థలో నెలకొన్న అవినీతిని బయటపెడుతున్నాయని పేర్కొన్నారు.

ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, అభిమానులకు టికెట్లు అందకుండా మధ్యవర్తుల ద్వారా అధిక ధరలకు విక్రయించడం, ప్రభావశీల వర్గాలకు ప్రత్యేక కేటాయింపులు చేయడం వంటి ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. క్రీడలను అభివృద్ధి చేయాల్సిన సంస్థలు కొంతమంది అవినీతి పరుల చేతుల్లో వ్యాపార కేంద్రాలుగా మారడం దురదృష్టకరమన్నారు.

ఎజూలో ఆర్థిక అక్రమాలు, నిధుల దుర్వినియోగం, పరిపాలనా లోపాలు, క్రికెట్ ఎంపికల్లో అన్యాయం, జిల్లా స్థాయి క్రీడాకారుల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతున్నాయని ఆరోపించారు. డబ్బు, రాజకీయ ప్రభావం, లాబీయింగ్ కారణంగా నిజమైన ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు అవకాశాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన అన్ని ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని, టికెట్ బ్లాక్ మార్కెట్ మరియు అవినీతి వ్యవహారాల్లో పాల్గొన్న అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎజూ ఆర్థిక వ్యవహారాలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని, టికెట్ విక్రయాల్లో పూర్తి పారదర్శక విధానం అమలు చేయాలని, స్థానిక యువ క్రికెటర్లకు న్యాయం జరిగేలా ఎంపిక విధానాన్ని రూపొందించాలని కోరారు.

క్రీడా సంఘాలను అవినీతి, దందా రాజకీయాల నుండి కాపాడాలని, క్రీడలను యువత భవిష్యత్తుగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతి అధికారులను కాపాడే ప్రయత్నం జరిగితే రాష్ట్రవ్యాప్తంగాూా్ఖీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## హరీశ్ రావు చొరవతో బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఎల్ఓసీ



సిద్ధిపేటలోని హరీశ్ రావు క్యాంపు కార్యాలయంలో పులిగిల్ల లింగ ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని అందజేశారు.

నంగునూరు మండలం మే 22 విజన్ ఆంధ్ర : నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పులిగిల్ల లింగప్రసాద్ హనుమాన్ మాల విరమణకు వెళ్లి భద్రాచలం వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్య ఖర్చుల కోసం అవసరమైన మొత్తానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్ఓసీ ఇప్పించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, వెంకటాపూర్ సర్పంచ్ రేకులపల్లి సంతోష్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావును సంప్రదించారు. హరీశ్ రావు అమెరికా పర్యటనలో ఉన్నప్పటికీ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తన వ్యక్తిగత సిబ్బంది ద్వారా పరిస్థితిని వాకబు చేశారు. వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందేలా చర్యలు చేపట్టాలని ఇక్కడి వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు రూ. 2 లక్షల ఎల్ఓసీ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు శుక్రవారం

## వేతన పెంపు హర్షణీయం : కాంగ్రెస్



పాపన్నపేట, విజన్ ఆంధ్ర,మే 22 న్యూస్ : రాష్ట్రం లోని 1.11 కోట్ల మందికి పైగా కార్మికులకు మేలు జరిగేలా వేతనాల పెంపు నిర్ణయం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రం లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు,కార్మికులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలాధ్యక్షుడు పాలాభిషేకం చేశారు. మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు .

# సరస్వతి అంత్య పుష్కరాల ఆధ్యాత్మిక ఉత్సాహాలు , సాంస్కృతిక వైభవం..!

మహాదేవపూర్ మే 22 (విజన్ ఆంధ్ర) సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలో ఆధ్యాత్మిక ఉత్సాహం, సాంస్కృతిక వైభవం నిండుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. పుష్కర ఘాట్‌ల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలపై సాంస్కృతి సారథి కళాకారులు ఆలపించిన భక్తి గీతాలు, జానపద గీతాలు, ఆధ్యాత్మికానందాన్ని అందించాయి. ముఖ్యంగా సరస్వతి అమ్మవారి మహిమను, నదీ సంస్కృతిని ప్రతిబింబించే పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

సరస్వతి పుష్కరాలు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే పవిత్ర పర్వదినాలు కాగా, ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భక్తులకు చేరువ అవుతుండటంతో పాటు, రాష్ట్ర కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే వేదికగా మారుతున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను ఆస్వాదిస్తూ కళాకారులను అభినందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు

జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు అధికారులు పుష్కరాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టగా, భక్తులకు ఆధ్యాత్మికంతో పాటు సాంస్కృతిక ఆనందాన్ని అందించేలా ఏర్పాట్లు చేశారు.



# పక్కా ప్రణాళికలతో ఉత్తమ ఫలితాలు సాధించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, (విజన్ ఆంధ్ర) ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించేలా పక్కా ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా, గత విద్యా సంవత్సరం ఫలితాలు తగ్గడానికి గల ప్రధాన కారణాలను సమీక్షించి, వచ్చే విద్యా సంవత్సరంలో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా ఫలితాలను గణనీయంగా మెరుగుపరచాలని ప్రిన్సిపాల్స్‌ను కు దిశానిర్దేశం చేశారు.

కళాశాలల్లో విద్యార్థుల అటెండెన్స్ (హాజరు) శాతాన్ని పెంచడంతో పాటు, ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కళాశాలల్లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నివేదికలను రూపొందించి వెంటనే సమర్పించాలని ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. ఇంటర్ కళాశాలల్లో అకడమిక్ పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు గాను, పాఠశాలల మాదిరిగానే జిల్లా వ్యాప్తంగా సరికొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. డిస్ట్రిక్ట్ మానిటరింగ్ కమిటీ ద్వారా ఈ క్లస్టర్ల పరిధిలోని కళాశాలల విద్యా తీరును నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. బోధనా నైపుణ్యాలను, సరికొత్త విద్యా విధానాలను లెక్చరర్లకు చేరవేసేందుకు గాను త్వరలోనే ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి గణేష్ జాదవ్, జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**- పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు.**

**- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.**

**- నిర్లక్ష్యం వహించిన పక్షంలో శాఖాపరమైన చర్య తప్పవు**

**- రాత్రి వేళల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.**



పెద్ద శంకరంపేట్: మే 22: విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శుక్రవారం పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లపల్లిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్‌ను తనిఖీ చేశారు. ఆయన వాహనాల తనిఖీ విధానాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును సమీక్షించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలు, రవాణా ధృవపత్రాలను సరిచూసుకోవాలని ఆయన ఆదేశించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అక్రమ రవాణాలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విధుల్లో ఉన్న సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన నొక్కి చెప్పారు. రాత్రిపూట పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా ట్రాఫిక్ లాఠీలు, రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించాలని కూడా ఆయన ఆదేశించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం జొన్న పంటని ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలనీ జిల్లా కలెక్టర్ కి వినతి

**---- రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు కి వివిధ గ్రామాల నుండి తీసుకొచ్చిన పలువురు రైతులతో కలిసి జొన్న పంటను పరిశీలన చేసి, ఆరుగాలం కష్టపడి ఈ (రబి) యాసంగిలో సీజన్లో జొన్నలు పండించిన రైతులు తమ పంట కాంట చేసిన లారీలల్లో లోడింగ్ కాకపోవడంతో తమ పంటని అతి తొందరగా లారీల కోసం ఎదురు చూస్తూన్న దృశ్యాలు కళ్ళకు అద్దినట్టుగా కనిపిస్తుందని బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.. దింతో కొంత మంది రైతులు ప్రయివేట్ వ్యాపారస్తులకు ఒక క్వింటాల్ కి 2500 నుండి 2వేల 700రూపాయల వరకు, తక్కువ ధరకు అమ్ముకోవడం వలన అతి తీవ్రంగా రైతుల ఆర్థిక బలహీనతగా ఆసరాగా చేసుకోని నష్టపోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇకనైనా తమ పంటని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో పాక్స్ ద్వారా రైతులు పండించిన పూర్తి పంటని ఎలాంటి నిబంధన లేకుండా కొనుగోలు చేయవలసిన అవసరం ఉందని అయన అన్నారు. మరి ముక్యంగా గన్ని బ్యాగుల సమస్య అదే విదంగా కాంట చేస్తే లారీల సమస్య, గోడౌన్ ల సమస్యలను పరిస్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ హామీచ్చారు. తమ అతి తొందరలో పంటని కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలో దాదాపుగా 1 లక్ష 12 వేల 316 ఎకరాలలో 39 వేల 189 మంది రైతులు జొన్న పంటని సాగుచేస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఒక్కొక్క ఎకరాకి దాదాపుగా 20 నుండి 25 క్వింటాల్ వరకు దిగుబడి వస్తుందని,జిల్లాలో 30 లక్షల క్వింటాల్ వరకు పంట దిగుబడి వస్తుంది. కానీ ఇప్పటికే 80 శాతం వరకు పంట కోత అయిపోయిందని రైతులు ద్వారా తెలుసుకోవడం జరిగింది. గత నాలుగు రోజుల క్రితం అతి తీవ్రంగా ఈదురు గాలులతో కూడిన వడగాండ్ల వర్షం పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని. అతి త్వరలో కొనుగోలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న రైతులు సంగెపు అమల్ రాజ్, రాజు, మధుసూదన్, భీమ్ రావు, విలాస్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆధార్ నమోదు మరియు అప్డేట్ తప్పనిసరి:----జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో చిన్న పిల్లలందరికీ ఆధార్ నమోదు (ఎన్‌రోల్‌మెంట్) తప్పనిసరిగా చేయించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ఆధార నవీకరణ, ఇతర సంబంధిత అంశాలపై ఆయన డిస్ట్రిక్ట్ లెవెల్ ఆధార్ మానిటరింగ్ కమిటి సమావేశం నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఆధార్ కార్డు లేని చిన్నారుల తల్లిదండ్రులు వెంటనే తమకు సమీపంలోని ఆధార్ కేంద్రాలకు వెళ్లాలని, అక్కడ మీసేవ ద్వారా పొందిన అసలు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాన్ని సమర్పించి పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులకు బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వేలిముద్రలతో పాటు ముఖ గుర్తింపు (ఫేస్ అథెంటికేషన్) ఖచ్చితంగా చేయించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం తపాలా శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ఆధార్ నమోదు చేసేందుకు ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నారు. కాబట్టి, ఇప్పటివరకు బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోని వారు తమ గ్రామాలలోని ఆధార్ కేంద్రాలకు లేదా పోస్టల్ కేంద్రాలకు వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలనీ, ఆధార్ అప్డేట్ చేసుకోని యెడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. ఆధార్ కార్డు లేని పిల్లలకు కొత్త కార్డులు జారీ చేయడం, అప్డేట్లు లేని వారికి అప్డేట్ చేయడం, అలాగే పుట్టిన తేదీ, పేర్లలో ఎలాంటి తప్పులు ఉన్నా వాటిని సవరించడం వంటి పనులను అతి త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో డీపీఓ రమేష్, యు ఐ డి ఏ ఐ రీజినల్ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ శ్రావణ్ కుమార్ , ఈ.డి.యం రవి, స్కూల్ ఆధార్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నరేందర్, సిఎస్సి డిస్ట్రిక్ట్ మేనేజర్ రాహుల్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రఘురామణ, విద్యా, వైద్యం, బ్యాంక్ మేనేజర్, తపాల, పోలీస్, తదితరులు పాల్గొన్నారు.



# దైవాలగూడలో విషాదం..

## అగ్నికి ఆహుతైన ఇల్లు -- కన్నీటిలో బాధిత కుటుంబం

షాబాద్, మే 22(విజన్ ఆంధ్ర) షాబాద్ మండలంలోని దైవాలగూడ గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని ఓ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న సామగ్రి, గృహోపకరణాలు అగ్నికి ఆహుతై అపార ఆస్తి నష్టం సంభవించింది. బాధితుడు తూర్పాటి వెంకటయ్య కుటుంబం ఒక్కసారిగా నిరాశ్రయులుగా మారింది.స్థానికుల సమాచారం మేరకు మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో గ్రామస్తులు అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించి,అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే ఇంట్లోని సామాన్లు పూర్తిగా కాలిపోయినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో 15 లక్షల రూపాయల నష్టం,8,తులాల బంగారం,40 తులాల వెండి నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.ప్రభుత్వ అధికారులు స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు తూర్పాటి వెంకటయ్య విజ్ఞప్తి చేశారు. ఘటన విషయం తెలుసుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# రైతుల ధాన్యం వెంటనే అన్‌లోడ్ చేయాలి

## మిల్లర్లకు సబ్ కలెక్టర్ హెచ్చరిక

బెల్లంపల్లి మే 22 విజన్ ఆంధ్ర : రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ మిల్లర్లను హెచ్చరించారు. తాండూర్ మండలం రెచిని గ్రామంలోని కార్తికేయ రైస్ మిల్లును స్థానిక తహసీల్దార్ జ్యోత్స్నతో కలిసి సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.

మిల్లులో ధాన్యం దిగుమతి, అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన సబ్ కలెక్టర్, నిల్వ ఉన్న ధాన్యాన్ని వేగంగా అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియలను త్వరగా నిర్వహించాలని సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ తనిఖీలో ఆర్ఐ బొలిశెట్టి పద్మజతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా, మే 22,(విజన్ ఆంధ్ర); నిర్మల్ పట్టణంలో జరుగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం పట్టణంలోని పురపాలక కార్యాలయంలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియపై కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్, హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగస్వామ్యమైన అధికారులను, ఈ ప్రక్రియకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే, పట్టణ ప్రాంతాలలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మరింత జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు. హౌస్ లిస్టింగ్ కి సంబంధించి అధికారులను పలు ప్రశ్నలు అడిగి వారి అవగాహనను అంచనా వేశారు. ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రశ్నలు అడిగి అవసరమైన మేరకు వివరాలు సేకరించాలన్నారు. లిస్టింగ్ ప్రక్రియను మొత్తం పారదర్శకంగా పూర్తి చేయాలని వివరించారు. ఎక్కడా కూడా ఎటువంటి పొరపాటు చేయవద్దని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సేఫ్టీ నిబంధనలు గాలికి..!

## కంపెనీ నిర్లక్ష్యంతో కార్మికుడు ఆస్పత్రిపాలు

## భారీ ఇనుప బీమ్ కూలి తీవ్ర గాయాలు..

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

జీడిమెట్ల, మే 22 (విజన్ ఆంధ్ర); జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో మరోసారి పరిశ్రమల భద్రతా లోపాలు వెలుగుచూశాయి. కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి పనులు నిర్వహిస్తున్న కంపెనీల నిర్లక్ష్యం కారణంగా ఓ కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. తగిన సేఫ్టీ ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌రెడ్డి నగర్ పారిశ్రామిక వాడలో ఉన్న మవోత్ స్ట్రక్చర్ ఫ్యాబ్రికేషన్ కంపెనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన గోసుల రామకృష్ణ ఫ్యాబ్రికేషన్ కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 22న విధుల్లో భాగంగా కంపెనీలో పనులు నిర్వహిస్తున్న సమయంలో భారీ ఇనుప బీమ్ ఒక్కసారిగా అదుపుతప్పి అతనిపై పడింది. ప్రమాద సమయంలో అక్కడ తగిన సేఫ్టీ పరికరాలు లేకపోవడం, క్రేన్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం వల్లే ఘటన జరిగిందని సహచర కార్మికులు చెబుతున్నారు. బీమ్ బరువుతో రామకృష్ణ చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికులు వెంటనే అతడిని షాపూర్ నగర్‌లోని రామ్‌రాజ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై రామకృష్ణ భార్య గోసుల పద్మావతి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కంపెనీ యాజమాన్యం కార్మికుల భద్రతను పూర్తిగా విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆమె ఆరోపించారు. పరిశ్రమలో కనీస భద్రతా ప్రమాణాలు అమలు చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేదే కాదని పేర్కొన్నారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ అందించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాల గణపురం మే 22 (విజన్ ఆంధ్ర)జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామం లోని హమాలీ కూలీలకు మరియు మహాత్మ గాంధి ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి ఎండల ప్రభావం తీవ్రంగా ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని తెలియచేసి, మజ్జిగ ప్యాకెట్స్ అందించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి దీ.అనిల్ రాజ్,వార్డ్ మజ్జిక 250 ప్యాకెట్స్ స్పాన్సర్ డాక్టర్ సుగుణాకర్ రాజ్, మెంబర్స్ కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, గోరిగే సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, వంగ సతీష్, బత్తిని వేణు గౌడ్, గోరిగే సాయిలు, తాండ్ర భరత్,నాజ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్,సీనియర్ నాయకులు కొయ్యడ రామలింగ, రామచంద్ర,జెగ్గం ఆనంద్, శివరాత్రి ఎల్లయ్య,కుర్రేముల రమేష్, మోటె యాదగిరి,జిగురు ఉపేందర్, గోరిగే మధు, ఉపాధి హామీ సిబ్బంది నల్ల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కారాబర్ చెరుకు అజయ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట విజన్ ఆంధ్ర, మే 22; ఏడుపాయల చెక్ డ్యాం సమీపంలో ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ప్రకారం వివరాలు..సంగారెడ్డి జిల్లాలోని నవాబ్ పేట గ్రామానికి చెందిన కంకరి నాగరాజు(31)కు అపుడపుడు ఫిట్స్ వస్తుంది.అమ్మవారి దర్శనం కోసం శుక్రవారం ఉదయం ఏడుపాయలకు వచ్చాడు.ఏడుపాయల చెక్ డ్యాం సమీపంలో స్నానం చేయడానికి నీటిలోకి దిగాడు.నీటిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీట మునిగాడు.కాసేపటికి అటుగా వెళ్లిన స్థానికులు ఒడ్డుపై ఉన్న చెప్పులు, బట్టలు, ఫోన్ ను గుర్తించి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి మాసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకం కింద 8 లక్షల వ్యయంతో మట్టి రోడ్డును ప్రారంభించిన నెల్లుట్ల సర్పంచ్

లింగాల గణపురం మే 22 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద అక్షరాల 8 లక్షలు రూపాయలు పనులను పెరబోయిన యాదయ్య ఇంటి నుండి బైపాస్ రోడ్డు వరకు మట్టి రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి దీ.అనిల్ రాజ్,వార్డ్ మెంబర్స్ కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, గోరిగే సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, వంగ సతీష్, బత్తిని వేణు గౌడ్, గోరిగే సాయిలు, తాండ్ర భరత్, డాక్టర్ సుగుణకర్ రాజ్,నాజ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్,సీనియర్ నాయకులు కొయ్యడ రామలింగ, రామచంద్ర,జెగ్గం ఆనంద్, శివరాత్రి ఎల్లయ్య,కుర్రేముల రమేష్, మోటె యాదగిరి,జిగురు ఉపేందర్, గోరిగే మధు, ఉపాధి హామీ సిబ్బంది నల్ల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కారాబర్ చెరుకు అజయ్, తదితరులు పాల్గొన్నారు



## మంచినీళ్ల బండ గ్రామంలో నిద్రిస్తున్న మహిళపై దాడి చేసి మూడు తులాల బంగారు గొలుసు అపహరణ

## తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మహిళా మృతి

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిద్దిపేట సిపి ఏసిపి స్థానిక పోలీసులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 22 సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్ల బండ గ్రామంలో గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బోయిని రాజ్యలక్ష్మి అనే మహిళపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి మూడు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు.ఆసుపత్రికి తరలించగా రాజ్యలక్ష్మి మృతి చెందింది.ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్ల బండ గ్రామంలో బోయిని రాజ్యలక్ష్మి గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి మూడు తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లారు ఇది దొంగల పనేనా,పాత కక్షల, ఏలా జరిగింది అనేది వివరాలు తెలియాల్సింది. ఉదయం కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా తీవ్ర గాయాలతో ఉన్న రాజ్యలక్ష్మి ని వెంటనే గ్రామస్తుల సహకారంతో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్ కు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ రాజ్యలక్ష్మి మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి సిద్దిపేట కమిషనర్ రష్మీ పెరుమాళ్ హుస్నాబాద్ ఏసీపీ సదానందం సీఐ శ్రీనివాస్ అక్కన్నపేట హుస్నాబాద్ కోహెడ ఎస్సైలు లక్ష్మారెడ్డి ప్రశాంత్, అభిలాష్ లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.క్రైమ్ క్లూస్ టీమ్



జాగిలాలతో పరిసర ప్రాంతాలను పరిశీలించి వివరాలు సేకరించారు..స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా స్థానిక పోలీసులు మండలంలో దొంగల ఎక్కువ ఉందని ఆరు బయట నిద్రించవద్దని విలువైన వస్తువులు జాగ్రత్తగా కాపాడుకోవాలని ప్రజలకు పోలీసులు ఎన్ని జాగ్రత్తలు చెప్పినప్పటికీ మంచినీళ్ల బండ గ్రామంలో ఈ ఘటన జరిగింది. గ్రామాలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆరుబయట నిద్రించవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# 'సెట్' అయితే సేఫ్.. లేదంటే కూల్చివేతే!

- దుండిగల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- కేవలం ఎంపిక చేసిన భవనాలపైనే అధికారుల ప్రతాపం..?
- దారికి రాని వారిపై, స్థానిక నాయకులు చెప్పిన వారిపైనే కక్షసాధింపు చర్యలు..?
- పాక్షిక కూల్చివేతలతో బిల్డప్..
- ఆపై యథేచ్ఛగా కొనసాగుతున్న పనులు

దుండిగల్, మే 22 (విజన్ ఆంధ్ర); సి ఎం సి దుండిగల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారం తీవ్ర వివాదాస్పదమవుతోంది. నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా సాగుతున్న భారీ భవనాలు, వాణిజ్య సముదాయాలపై కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు.. కేవలం కొందరిపైనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "కాసులు" చెల్లిస్తే మౌనం.. తమ దారికి రాకపోతే కూల్చివేతలు అన్నట్లుగా అధికారుల తీరు మారిందన్న విమర్శలు స్థానికంగా జోరుగా వినిపిస్తున్నాయి. పాక్షిక కూల్చివేతలతో రికార్డుల కోసం హడావుడి చేస్తున్న అధికారులు, ఆ తర్వాత అదే భవనాలు పూర్తి స్థాయిలో నిర్మితమై ప్రారంభోత్సవాలకు సిద్ధమవుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

నామమాత్రపు చర్యలు..

దుండిగల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల నియంత్రణ పేరుతో టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం కూల్చివేతలు నిర్వహించారు. దొమ్మర పోచంపల్లి గ్రామంలోని సర్వే నెం.168లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మూడు భవనాలను, గాగిలాపూర్ గ్రామంలో రహదారిని ఆక్రమించి నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలోని బృందం కూల్చివేసింది. అయితే, ఈ హడావుడి చర్యలన్నీ కేవలం ఉన్నతాధికారుల కళ్లుగప్పేందుకేనని, ఎంపిక చేసిన కొన్ని నిర్మాణాలపై దాడులు చేసి, అసలు అక్రమార్కులను తప్పించే వ్యూహం ఇందులో దాగి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పాక్షిక కూల్చివేతలు.. ఎవరికోసమో..?

అధికారుల "పాక్షిక" కూల్చివేతల నాటకానికి స్థానికంగా ఉన్న కొన్ని భవనాలే సజీవ సాక్ష్యాలు. గండి మైసమ్మ తాజా హోటల్ పక్కన జీ2 అనుమతులు తీసుకొని, నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులతో నిర్మించిన ఓ భవనంపై గతంలో ఫిబ్రవరి నెలలో అధికారులు సీజ్ చేసి, పాక్షికంగా కూల్చివేశారు. కానీ, ఆ తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారులకు సదరు అక్రమ భవన నిర్మాణదారుడికి మధ్య ఏమి ఒప్పందం జరిగిందో ఏమో కానీ ఇప్పుడు ఆ నిర్మాణం పూర్తిస్థాయిలో ముస్తాబై, వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమైంది. అదేవిధంగా, బహదూర్‌పల్లిలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో సుమారు 1500 గజాల్లో నిర్మించిన భారీ షెడ్డు విషయంలోనూ గతంలో అధికారులు కంటితుడుపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆ నిర్మాణం సైతం పూర్తి దశకు చేరుకున్నా అధికారులు మౌన ముద్ర దాల్చడం గమనార్హం.

'పెద్దల'పై ఈగ వాలనీయరు..

సామాన్యులు చిన్న ఇల్లు కట్టుకుంటే వాలిపోయే అధికారులు.. పెద్ద తలకాయల అక్రమ కట్టడాల విషయంలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గండి మైసమ్మ నుంచి గాగిలాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా ఒక భారీ షెడ్డు నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదు. కేవలం తమ మాట వినని వారిపై, లేదా స్థానిక రాజకీయ నాయకులు కక్ష సాధింపులో భాగంగా సూచించిన భవనాలపైనే అధికారులు కూల్చివేతల అస్త్రం ప్రయోగిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ శాఖ అవలంబిస్తున్న ఈ ద్వంద్వ వైఖరిపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఒకరికి నోటీసులు ఇచ్చి పనులు ఆపించడం.. మరొకరికి మౌనంగా అనుమతులు ఇచ్చి పనులు కానిచ్చేయడం వెనుక భారీగా అవినీతి చోటుచేసుకున్నట్లు స్పష్టమవుతోంది. "అక్రమ నిర్మాణాలన్నింటిపైనా పారదర్శకంగా ఒకే విధమైన చర్యలు ఎందుకు తీసుకోరు?" అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి దుండిగల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న ఈ 'కూల్చివేతల రాజకీయం'పై సమగ్ర విచారణ జరపాలి. పక్షపాతంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడదని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.